నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగులాంబ గద్వాల

గురువారం 9 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 9, 2023 | JOGULAMBA GADWALA | పేజీలు PAGES : 12



ప్రచారంలో భాగంగా గద్వాల మండలం పరుమాల గ్రామంలో కార్యకర్తలతో ర్యాలీగా వెళ్తున్న ఎమ్మెల్యే బండ్ల

8

# నాటి దుస్థితికి కాంగ్రెస్సే కారణం

- మళ్లీ పొరపాటు చేస్తే భవిష్యత్ అంధకారమే..
- తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం: గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- కాకులారం, పరుమాల, పూడూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

తెలంగాణ దశాబ్దాల దుస్థితికి కారణం కాంగ్రెస్సేనని, కారు గుర్తుకు ఓటు అభివృద్ధికి మలుపని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. హస్తం పార్టీ ఎన్ని కట్టలు పంచినా గెలుపు కారుదేనని ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని కాకులారం, పరుమాల గ్రామాల్లో ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణమోహన్‌రెడ్డి పర్యటిస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సర్పంచులు, మహిళలు, బీఆర్‌ఎస్ నాయకులు శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందజేసి గజమాలతో స్వాగతం పలికారు. ఈక్రమంలో ఎమ్మెల్యే పలు చర్చిలలో ప్రార్థనలు చేసి మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బీఆర్‌ఎస్ పాలనలో పల్లెలన్ని విధాలా అభివృద్ధి చెందాయన్నారు. చరిత్రలో నిలిచిపోయేలా గ్రామాలు ప్రగతి సాధించాయని, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశంలోనే రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్ అని తెలిపారు. - గద్వాల రూరల్, నవంబర్ 8





కేసీఆర్ క్యాంటిన్‌లో భోజనం చేస్తున్న ప్రజలు (ఫైల్)

- పేదల కడుపునింపుతున్న ఎమ్మెల్యే బండ్ల
- వివిధ సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ
- కేసీఆర్ స్టడీ సర్కిల్‌తో నిరుద్యోగులకు చేయూత
- ఉచిత బస్‌పాసులు, డ్రైవింగ్ లైసెన్స్‌లు అందజేత
- ఆరోగ్య పరిరక్షణకు రూ.5 లక్షల బీమాతో భరోసా

IV

# రూ.5కే ఆహారం

అన్నం.. కర్రీ, సాంబర్.. వాటర్ ప్యాకెట్.. రూ.5కే.. రుచికరమైన భోజనం. ఇదేదో హోటల్లో.. రెస్టారెంట్లో కాదండి.. నిరుపేదల కోసం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అందిస్తున్న ఆహారం.. కేసీఆర్ క్యాంటిన్‌లో తక్కువ ధరకే భోజనం అందిస్తూ పేదల కడుపు నింపుతున్నారు. ఇదొక్కటే కాదండి.. కేసీఆర్ స్టడీ సర్కిల్ పేరుతో నిరుద్యోగులకు ఉద్యోగాల ప్రిపరేషన్ కోసం కోచింగ్ ఇస్తున్నారు. ఉచితంగా బస్‌పాసులు, 25 వేల మందికి సొంత డబ్బుతో డ్రైవింగ్ లైసెన్స్‌లు అందజేశారు. ఆరోగ్య పరిరణక్షకు రూ.5 లక్షల బీమా వర్తింపజేస్తున్నారు. ఇలా పుట్టినగడ్డ రుణం తీర్చుకోవాలనే ఆలోచనతో ఓవైపు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ.. మరోవైపు సామాజిక కార్యక్రమాల ద్వారా ప్రజలు, నిరుద్యోగులు, విద్యార్థులకు చేయూతనిస్తున్నారు. పదిమందికి మేలు చేయాలన్న సంకల్పంతో పేదలకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు చేరువవుతూ బండ్ల తన మార్క్ చాటుకుంటున్నారు. - గద్వాల, నవంబర్ 8



ప్రచారంలో భాగంగా రాజోళి మండలకేంద్రంలో ప్రచారం చేస్తున్న అలంపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి విజయుడు

8

# బీఆర్‌ఎస్‌తోనే సమన్యాయం

- ప్రత్యేక నిధులతో ప్రగతి పథంలో పల్లెలు
- నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి
- కారు గుర్తుకే ఓటేసి ఆశీర్వదించాలి
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు
- ఉండవెల్లి, మానవపాడు, రాజోళి మండలాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

# నామినేషన్ల జోరు

- ఉమ్మడి జిల్లాలో ఆరో రోజు 43 దాఖలు
- అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో ఎమ్మెల్యేల నామినేషన్

IV

# కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుడే..

- నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

8